

రేపు ఎన్‌ఎంఎంఎస్ పరీక్ష

కామారెడ్డి టౌన్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌ను 24న ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12. 30గంటల వరకు నిర్వహించనున్నట్లు డీఈవోరాజు తెలిపారు. హాల్‌టికెట్‌లను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయ వెబ్‌సైట్ బీఎస్ఈ. తెలంగాణ. జీవోవి.ఇన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి యూజర్‌ఐడీ,పాస్వర్డ్, డెట్ ఆఫ్‌బర్త్‌తో డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టికెట్, బాల్‌పాయింట్‌పెన్, పరీక్షప్యాడ్‌లతో గంట ముందు చేరుకోవాలని సూచించారు.

సుభాష్‌రెడ్డికి షోకాజ్ నోటీసులు జారీ

- ఎల్లారెడ్డిలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని అధిష్ఠానానికి ఎమ్మెల్యే ఫిర్యాదు
- వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలన్న కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ
- లేదంటే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరిక

కామారెడ్డి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నేత వడ్డెపల్లి సుభాష్ రెడ్డికి ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి శుక్రవారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వడ్డెపల్లి సుభాష్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని.. ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ రెండుగా చీల్చి గ్రూపులు ప్రోత్సహిస్తున్నాడని, అలాగే ఇటీవల విలేకరుల సమావేశం నిర్వహించి మరీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలుచేయడం లేదని, రైతులకు రుణమాఫీ చేయలేదని అని మాట్లాడిన విషయాలను కాంగ్రెస్ పెద్దల దృష్టికి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు తీసుకొచ్చారు. ఇటీవల కాలంలో నియోజకవర్గంలో సొంత పార్టీ ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుపై సుభాష్‌రెడ్డి పలు ఆరోపణలు చేయడంపైనా ఎమ్మెల్యే వర్గీయులు పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సీరియస్‌గా తీసుకున్న కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి శుక్రవారం సుభాష్‌రెడ్డికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు, ఆయన వర్గీయులు చేసిన ఫిర్యాదుకు వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని, లేని పక్షంలో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని సుభాష్‌రెడ్డిని కమిటి హెచ్చరించింది.



కేంద్రపథకాలపై
సమీక్ష జరిగేనా?

- గత దిశ సమావేశాలన్నీ మొక్కుబడిగానే..
- కేంద్ర పథకాల అమలుపై కొరవడిన సమీక్ష
- ఆసక్తి చూపని జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు
- నేడు కలెక్టరేట్‌లో దిశ సమావేశం
- కొత్త ఎంపీ ఆధ్వర్యంలో మొదటి దిశ
- కొత్త ఎమ్మెల్యేలు దిశసమావేశానికి హాజరయ్యేనా?

కామారెడ్డి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి):

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై జిల్లాలో అమలవుతున్న తీరుపై దిశ సమావేశంలో పూర్తి స్థాయిలో ప్రజాప్రతినిధులు సమీక్ష జరుపుతారో లేదో చూడాలి. గతంలో 5 ఏళ్లలో అప్పటి ఎంపీ ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం (దిశ) మొక్కు బడిగానే కొనసాగుతూ వచ్చింది. దిశ సమావేశానికి అప్పటి మాజీ ఎమ్మెల్యేలు సైతం హాజరుకాకపోవడంతో వాయిదాల పర్వం కొనసాగింది. అయితే పార్లమెంట్ ఎన్ని కల తర్వాత మొదటిసారిగా దిశ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. కొత్త ఎంపీ సురేష్ షెట్కార్ ఆధ్వర్యంలో జరగనున్న మొదటి దిశ సమావేశానికి కొత్త ఎమ్మెల్యేలైన హాజర వుతారా లేదా అనేది వేచి చూడాలి. నూతన ఎంపీగా బాధ్యతలు స్వీకరించి ఐదునెలల తర్వాత దిశ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతీ మూడు, ఆరునెలలకు జరగాల్సిన ఈ కమిటీ సమావేశం గతంలో పూర్తిస్థాయిలో జరిగిన దాఖలాలు ఎక్కడా లేవు. వాస్తవా నికి అభివృద్ధి సంక్షేమ పథకాలలో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర ప్రభుత్వ నిధులు జిల్లాకు వస్తుంటాయి. అయితే జిల్లాకు అందిన నిధులు ఆ నిధులతో చేపట్టిన పనులు చర్చించి తదుపరి అవసరాల కోసం ఈదిశ కమిటీ సమావేశంలో ప్రతిపాదనలు పంపాల్సి ఉంటుంది.

సమావేశంలో చర్చకు వచ్చేవి..

దిశ కమిటీ సమావేశంలో ఈజీఎస్, దీన్‌దయాల్ అంత్యోదయ యోజన, దీన్‌దయాల్ గ్రామీణకౌసల్‌యోజన, ప్రధానమంత్రి గ్రామీణ సడక్‌యోజన, జాతీయసామాజిక భద్రత పథకం, ప్రధానమంత్రి ఆవాస్‌యోజన, ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, జిల్లా గ్రామీణ మంచినీటి సరాఫరా, పారిశుధ్యం, ప్రధాన మంత్రి కృషి సంచాయి యోజన, డిజిటల్ ఇండియా, భూ రికార్డుల కంప్యూటరీకరణ, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన, శ్యాం ప్రకాష్ ముఖర్జీ అర్బన్‌మిషన్, నేషనల్ హెరిటేజ్ సిటీ డెవలప్‌మెంట్ అండ్ అడ్మెంటేషన్ యోజన, స్మార్ట్ సిటీ మిషన్, ఉద్యోగ డిస్కిమ్ యోజన, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, నేషనల్ హెల్త్‌మిషన్, సర్వశిక్ష అభియాన్, ఐసీడీఎస్, మధ్యాహ్న భోజన పథకం, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, జల్‌మార్గ్‌వికాస్ ప్రాజెక్ట్, ప్రధానమంత్రి కౌసల్ వికాస్‌యోజన, ఇంటర్‌నెట్ సేవా కేంద్రాలు తదితర కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుతీరు ఆయా శాఖల ప్రభుత్వ పథకాల తీరుపై సమీక్షించాల్సి ఉంటుంది. ఇవికాకుండా యువజన,క్రీడా అభివృద్ధి, టెలికాం, రైల్వే,కేంద్రియ విద్యాలయ, నవోదయ విద్యాలయాలతో పాటు కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు ఆయా ప్రభుత్వ శాఖల కార్యకలపాలపైన కూడా సమావేశంలో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది.

సంక్షేమ పథకాల్లో సమస్యలకు పరిష్కారం

ఢిల్లీ స్థాయిలో వచ్చే పనులు, నిధుల విషయాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాల పనుల ప్రతిపాదన విషయంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు సమీక్షల ద్వారా ఎంపీలకు అందిస్తే కేంద్రస్థాయిలో కొంత పర్యవేక్షణ జరిపి సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుంది. దిశ కమిటీ సమావేశాలు క్రమంతప్పకుండా జరిగితే జిల్లాకు కూడా అదేస్థాయిలో నిధులు సత్వరం మంజూరయ్యే అవకాశం ఉంటుంది. ఉన్నతస్థాయి ఆదేశాల మేరకు అధికారులు ప్రతిపాదనలు పంపుతున్న ఏండ్ల తరబడి అవి పెండింగ్‌లో ఉండడం, వాటిని ఢిల్లీ స్థాయిలో పర్యవేక్షణ చేయకపోవడంతో జాప్యం అవుతున్నాయి. పర్యటకం, దేవాలయాల అభివృద్ధి, జలరవాణా, రైల్వే రవాణా తోపాటు ఇతర సంక్షేమపథకాలు కూడా దిశ కమిటీ సమావేశంలో చర్చించి అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు పంపితే జిల్లా అభివృద్ధికి అదనంగా నిధులు లభించే అవకాశం ఉంటుంది. కేంద్రప్రభుత్వ పథకాలపైన క్షేత్రస్థాయిలో అధికారులకు స్థానిక సంస్థ ప్రతినిధులకు అవగాహన లేకపోవడంతో కొన్ని జిల్లాలో (...మిగతా 8వ పేజీలో)



ఎంపీ సాబ్ జర ఇదర్ దేఖో!

- డిచ్‌పల్లి రైల్వే స్టేషన్‌లో ఫ్లైఓవర్ వంతెన లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- రైలు నిలిచిందా బతుకు గోవిందా



7

వరి గడ్డిని కాల్చేస్తున్న రైతులు

- భూసారం దెబ్బతింటుందన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు
- వాయు కాలుష్యం పెరుగుతుందని రైతులకు వినతి



7

పాఠశాలకు పాత సిబ్బందే కావాలి

- పాఠశాల ఆవరణలో బైఠాయించిన విద్యార్థులు
- సముదాయించిన ఎంఈవో
- పాత సిబ్బందినే కొనసాగిస్తామనడంతో శాంతించిన విద్యార్థులు



8



వైద్యుల్లేరు.. సేవల్లేవ్.!

- రాత్రిపూట పేదలకు అందని అత్యవసర సేవలు
- డాక్టర్లను నియమించాలంటున్న స్థానికులు

బీర్కూర్, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఒకే డాక్టర్ ఉండటంతో ఉదయం నుంచి సాయంత్రం వరకే రోగులకు వైద్యసేవలు అందుతున్నాయి. రాత్రివేళలో డాక్టర్ లేక వైద్యంకోసం వచ్చే రోగులు అవస్థలు పడుతున్నారు. పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యులను నియమించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బీర్కూర్ సమీపంలోని మంజీరా నదిపై బ్రిడ్జి నిర్మించారు. అప్పటి నుంచి నది అవతల నుంచి బీర్కూర్‌కు రాకపోకలు పెరిగాయి. అలాగే నది అవతల వైపున ఉన్న గ్రామాల నుంచి ప్రజలు వైద్యం కోసం బీర్కూర్ పీహెచ్‌సీకి వస్తున్నారు. దీనికితోడు బీర్కూర్ సరిహద్దున ఉన్న కోటగిరి మండల గ్రామాల ప్రజలు సైతం వైద్యం కోసం పీహెచ్‌సీకి వస్తున్నారు. దీంతో బీర్కూర్‌పీహెచ్‌సీకి రోగుల తాకిడి ఎక్కువుతుంది. ప్రతీరోజు సుమారు 200 మంది రోగులకు వస్తున్నట్లు వైద్యసిబ్బంది తెలిపారు. బీర్కూర్ పీహెచ్‌సీలో ఆరు పడకలే అందుబాటులో ఉన్నాయి. ఈ పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యులు ఉండాలి, 24గంటల పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెగ్యులర్ వైద్యుడు లేరు. ఉన్న ఒక వైద్యుడు కాంట్రాక్టు పద్ధతిలో కొనసాగుతున్నారు. ఆసుపత్రి ఏర్పాటు అయినప్పటికీ నుంచి ఉన్నతాధికారులు ఒక్క వైద్యుడినే నియమిస్తున్నారు. ఇలా నియమించడం వల్ల రాత్రి వేళలో వైద్యుడు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైద్యుడు లేక బాన్సువాడకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. 2023 జనవరిలో డోంగ్లి పీహెచ్‌సీ వైద్యురాలు శ్రీలేఖను ఉన్నతాధికారులు డిప్యూటేషన్‌పై బీర్కూర్ పీహెచ్‌సీకి పంపారు. ఆమె డిప్యూటేషన్ రద్దు కావడంతో ఆమె తిరిగి డోంగ్లికి తిరిగి వెళ్లిపోయారు. అప్పటి నుంచి రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కాంట్రాక్టు పద్ధతిలో వైద్యుడిగా గిరీష్ కుమార్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఒకే ఒక డాక్టర్ ఉండటంతో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రోగులకు వైద్య సేవలు అందుతున్నాయి. రాత్రివేళలో డాక్టర్ లేకపోవడంతో స్టాఫ్‌నర్సు, ఏఎన్ఎంలు అందుబాటులో ఉంటూ రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స నిర్వహించి (...మిగతా 8వ పేజీలో)

ధాన్యం కొనుగోళ్లను వేగంగా చేపట్టాలి



కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆదనపు కలెక్టర్

లింగంపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్లను వేగవంతం చే యాలని అదనపు కలెక్టర్ విక్టర్ అకారులను ఆదేశించారు. ఆయన శుక్రవారం లింగంపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ధాన్యాన్ని పరిశీలించి తూకాన్ని తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడారు. ట్రక్ షీట్‌లను వెంటవెంటనే ఆన్‌లైన్ చేయాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఆన్‌లైన్ చేసిన రెండు మూడురోజులలో డబ్బులను రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని రైతుకు వివరించారు. రైతులు దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని రైతులను కోరారు. ఆయన వెంట తహసీల్దార్ నరేందర్ ఉన్నారు.

ఎల్లారెడ్డిలో రెండు తలల దూడ జననం

ఎల్లారెడ్డి, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని గండి మాసాని పేటలో పుట్ల శ్రీనివాస్ అనే రైతుకు చెందిన గేదె శుక్రవారం రెండు తలలతో దూడకు జన్మనిచ్చింది. దీంతో రైతులు ఆశ్చర్య పోయారు. కాపాడుకునేందుకు పశువైద్య అధికారులను సంప్రదించగా వైద్యులు అందుబాటులో లేకపోవడంతో దూడ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో రెండు తలల దూడను చూసేందుకు రైతులు భారీగా తరలివెళ్లారు.



మృతి చెందిన రెండు తలల దూడ

సమగ్ర సర్వే డాటా ఎంట్రీని త్వరగా పూర్తి చేయాలి

- అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

తాడ్వాయి, నవంబరు22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఆర్థిక, సామాజిక కులగణన సర్వే వివరాలను ఎప్పటికప్పుడు కంప్యూటరీకరించాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈయన గురువారం మండల కార్యాలయంలో నిర్వహిస్తున్న డాటా ఎంట్రీని పరిశీలించి మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ సర్వే చేసిన ప్రతీ డాటాను కంప్యూటర్‌లో ఎక్కించాలని అన్నారు. ఎటువంటి తప్పులు జరగకుండా చూ డాలని అధికారులకు తెలిపారు. డాటా ఎంట్రీలో ఏవైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావా లని అన్నారు. సమస్యలు పరిష్కరించడానికి తమవంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం సిబ్బంది మాట్లాడుతూ డాటా ఎంట్రీకి సర్వర్ ప్రాబ్లం ఉందని దానిని పరిష్కరించాలని తెలిపారు. కోడ్‌నెంబర్ల సమస్యలు కూడా ఉన్నాయని తెలిపారు. అనంతరం అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ అందరూ ఒకేసారి డాటా ఎంట్రీ చేయడంతో సర్వే కొంత ప్రాబ్లం వస్తుందని త్వరలోనే పరిష్కారం అవుతుందని తెలిపారు. ఇప్పటి వరకు మండలంలో మొత్తం 635ను వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. త్వరలోనే మొత్తం పూర్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి రాజారాం, మండల తహసీల్దార్ రహీముద్దీన్, మండల అభివృద్ధి అధికారి సయ్యద్ సాజీద్ అలీ, ఎంపీవో సవితా రెడ్డి, సూపరింటెండెంట్ హన్మాండ్లు, మండల సిబ్బంది తదితరులు ఉన్నారు.



డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

ఏర్గట్ల పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన ఆర్మూర్ ఏసీపీ



ఏర్గట్ల పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన వెంకటేశ్వర్ రెడ్డి

ఏర్గట్ల, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆర్మూర్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర్ రెడ్డి పరిశీలించారు. అందులో భాగంగా స్టేషన్‌లోని రికార్డులను తనిఖీతో పాటు పరిసరాల ప్రాంతాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన వారికి వారి సమస్యలను పరిష్కరిచాలని ఎస్సై రాముకు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

లింబాద్రిగుట్ట ఆలయ హుండీ లెక్కింపు

భీమ్‌గల్, నవంబరు22(ఆంధ్రజ్యోతి): లింబాద్రిగుట్ట దేవాస్థానంపై గల హుండిని దేవదాయ పరిశీలకులు కమలమ్మ ఆలయ దర్మకర్తలు నంబి వంశస్థుల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో లెక్కించారు. హుండి ఆదాయం నాణెలతో కలిపి రూ.14లక్షల 85వేల752 కాగా అన్నదాన సత్రం హుండి రూ.6లక్షల 315రూపాయలు లెక్క వచ్చినట్టు ఆలయ దర్మకర్త పార్థసారథి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది చిన్నయ్య, సతీష్, ఆలయ దర్మకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో పెరిగిన విద్యాప్రమాణాలు

ముప్కాల్, నవంబరు22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం మౌళిక వసతుల కల్పనకు పెద్దపీత వేసిందని, విద్యప్రమాణాల మెరుగైనట్టు మండల విద్యాధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు. శుక్రవారం బాల్కొండ మండల కేంద్రంలో ఉపాధ్యాయులకు ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానల్స్ పై శిక్షణ తరగతులు నిర్వహించారు. తరగతి గదుల్లో ఉపాధ్యాయులకు బ్లాక్ బోర్డు స్థానంలో ప్లాట్‌ప్యానల్స్ అందుబాటులోకి వచ్చాయని అందుబాటులోకి వచ్చాయని, దీని ద్వారా ఉపయోగాల గురించి ప్రయోజనాలు అడియో, వీడియో ప్రదర్శించడం అంతర్జాతీయ పాఠశాలలో కూడా తరగతి గదులతో పోలుస్తున్నట్టు ఆయన తెలిపారు. విద్యార్థులు ఏలాంటి ప్రశ్నాలు అడిగిన గోగుల్‌లో సర్చ్ చేసి డిజిటల్ స్క్రీన్ ద్వారా వారికి బోధించవచ్చని దీనిని ఉపయోగించే పద్ధతి గురించి ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలను తొలగించాలి

భీమ్‌గల్, నవంబరు22(ఆంధ్రజ్యోతి): భీమ్‌గల్ మున్సిపల్ కేంద్రంలో ప్రధాన రహదారుల వెంట పెట్టిన ఫ్లెక్సీలను తొలగించాలని అన్ని పార్టీల ప్రజాప్రతినిధులకు, నాయకులకు మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు రహదారుల వెంట ఉన్న డివైడర్‌కు ఫ్లెక్సీలు పెట్టడం వల్ల వాహనదారుల దారి కనబడక ప్రమాదాలకు గురవుతున్నారని, డివైడర్‌కు రహదారుల వెంట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను రెండు రోజుల్లో తొలగించాలని తెలియాజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని

భీమ్‌గల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఈనెల 29, 30వచ్చే నెల 1వరకు ఆర్మూర్‌లో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు జూనియర్ బాలికల విభాగంలో పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన అక్షయ ఎంపికైనట్టు ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు లింబాద్రి తెలిపారు. ఇటీవల జరిగిన జిల్లాస్థాయి పోటీలలో అక్షయ ప్రతిభకనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని అక్షయను, పీడీ రమణను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసుదేవ్, రఘువస్, మురళీ, రాములు, వినోద్, రాజేందర్, తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే ఇసుక దందా : కాంగ్రెస్

భీమ్‌గల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ పాలనీలో ఇసుక అక్రమ రవాణా కొనసాగిందని అని ఇప్పుడు అధికారం కోల్పోయి మతిభ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వామి అన్నారు. శుక్రవారం పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. భీమ్‌గల్ పట్టణ కేంద్రంతో పాటు బడాభీమ్‌గల్ గ్రామంలో డబుల్ బెడ్‌రూంల పేరిట వందల ట్రిప్పులు ఇసుక డంప్ చేసుకొని హైదరాబాద్‌కు తరలించిన ఘటన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్నిదని ఇదీ తెలుసుకొలేని నాయకులు కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధిపొందడానికి ప్రయత్నిస్తున్నారని ఇదంతా గమనించిన ప్రజలు వీరిని ప్రతిపక్షంలో కూర్చొబెట్టాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా ఒక్కోక్కటి ఇచ్చిన హామీల మేరకు నెరవేర్చుకుంటూ ముందుకు పోతుందని తెలిపారు. ఈ సమావేశంలో మండల పట్టణ అధ్యక్షుడు స్వామి, పీసీసీ డెలిగేట్ కుంట రమేష్, ఎస్సీసెల్ నాయకులు పర్స అనంత్‌రావు, మహిళ నాయకులు కల్పన, గంగామణి, సోషల మీడియా కోఆర్డినేటర్ రాజేష్, తదితరులున్నారు.

గిరిజన భూములను తీసుకోవడం అప్రజస్వామ్యం : సీపీఐఎంఎల్ మాస్‌లైన్

ఆర్మూర్‌టౌన్, నవంబరు22(ఆంధ్రజ్యోతి): అడవి బిడ్డలైన గిరిజన భూములను లగచార్లలో ఫార్మకంపెనీ కొరకు తీసుకోవడం అప్రజస్వామ్యమని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి వి.ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కుమార్‌నారాయణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆరు గ్యారంటీలు అమలు సంపూర్ణం కాలేదని, రైతు భరోసాకు అతిగతి లేదని, ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ 40శాతం పూర్తయిందని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీకెఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవరాం, సత్తెక్క, నరేందర్, అనిష్, అర్వింద్ రవి, మనోజ్; శీను, పద్మ, రమేష్, శంకర్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

జక్రాన్‌పల్లి, నవంబరు22(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి 9వ సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థి విష్ణు చైతన్య ఎంపికైనట్టు వ్యాయమ ఉపాధ్యాయుడు గంగామోహన్ తెలిపారు. మెదక్ జిల్లాలోని మసాయిపేట్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 23, 24తేదీలలో జరిగే రాష్ట్రాయి 9వ సబ్‌జూనియర్ సాఫ్ట్‌బల్ పోటీలలో విష్ణువర్ధన్ పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేసిన జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విష్ణుచైతన్యను ఎంఈవో శ్రీనివాస్ ఉపాధ్యాయలు, వీడీసీసభ్యులు, గ్రామస్థులు అభినందించారు.

సునీల్‌రెడ్డిని సన్మానించిన వీడీసీసభ్యులు

వేల్పూర్, నవంబరు22(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలం వాడి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. వాడి గ్రామానికి విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయడంతో పాటు ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి డ్రికింగ్‌వాటర్ పైప్‌లైన్, బోరు మోటర్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సునీల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రెండు నెలల పాప లభ్యం

● శిశుగృహకు తరలించిన అధికారులు



ఎస్‌ఐ సమక్షంలో పాపను స్వాధీనం చేసుకున్నఅధికారులు

నవీపేట,నవంబరు22(ఆంధ్రజ్యోతి): మండలంలోని మోకన్‌పల్లి పంచాయతీ పరిధిలోని అంజుమాన్ ఫారంకు చెందిన శారద అనే మహిళ వద్ద రెండు మాసాల వయసు గల గుర్తు తెలియని పాప శుక్రవారం లభ్యమైంది. ఐసీడీఎస్ అధికారులు, పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అంజుమాన్ ఫారంకు చెందిన జంగిడి శారద, రవి దంపతులకు 11సంవత్సరాల వయసు గల ఇద్దరు కవల కూతుళ్లు, 8సంవత్సరాల వయసు గల కుమారుడు ఉన్నారు. భార్యభర్తలిద్దరు కూలీ పని చేసుకుని జీవిస్తుంటారు. గురువారం శారద వద్ద రెండు మాసాల వయసు గల పాప ఉన్నట్లు స్థానికులు అంగన్‌వాడీ టీచర్ సుష్మకు సమాచారం అందించారు. వెంటనే ఆమె పాప విషయంపై శారదను విచారించగా ఆమె పొంతన లేని సమాధానాలు ఇచ్చింది. దీంతో ఐసీడీఎస్ అధికారులకు సమాచారం అందించారు. శుక్రవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు స్వప్న, గణేష్‌లతో పాటు పోలీసు సిబ్బంది అంజుమాన్ ఫారం వెళ్లి విచారణ జరిపారు. శారద అధికారులకు సైతం పొంతనలేని సమాధానం ఇవ్వడంతో వెంటనే ఆమెను పాపతో సహ నవీపేట పోలీస్ స్టేషన్ తరలించారు. పోలీసు స్టేషన్‌లో శారద మాట్లాడుతూ తాను బుధవారం ధర్మాబాద్ నుండి నవీపేటకు రైలులో వస్తుండగా గుర్తు తెలియని మతిస్థిమితం లేని మహిళ తనకు పాపను ఇచ్చిందని పేర్కొంది. అనంతరం పాపను అధికారులు జిల్లా కేంద్రంలోని శిశు గృహకు తరలించారు. ఈ విషయంపై ఎస్‌ఐ వినయ్ మాట్లాడుతూ జంగిడి శారద వద్దకు పాప ఎలా వచ్చింది అనే విషయంపై విచారణ జరుపుతున్నామని అన్నారు.

వికలాంగులకు 6వేల పెన్షన్ ఇవ్వాలని ధర్నా



గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

ఎడపల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : వికలాంగులకు 6వేల పెన్షను వెంటనే ఇవ్వాలని కోరుతూ శుక్రవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాల పంచాయితీ కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి ఏశాల గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా వికలాంగులకు 6వేల పెన్షన్‌ను వెంటనే ఇవ్వాలన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం అవుతున్నా ఇప్పటి వరకు ఇవ్వలేదని వెంటనే ప్రతి వికలాంగుడికి 6వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వితంతువులు, వృద్ధులకు 4వేల పెన్షన్ ఇవ్వాలని, శరీర అవయవాలు లేవలేని స్థితిలో ఉన్న వికలాంగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇస్తున్నట్లుగా నెలకు 15వేలు ఇవ్వాలని, బ్యాక్‌లాగ్ పోస్టులు అమలు చేయాలని, వికలాంగులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని, ప్రతి నెల 5వ తేదీ లోపు వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు పెన్షన్లను ఇవ్వాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలలో మొదటగా వికలాంగులకు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మండల కార్యవర్గ సభ్యులు రాకేష్ వర్మ, గోపూర్ సాయిలు, సాయమ్మ, లకం సింగ్, లలిత, సుజాత, లావణ్య, నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

● జిల్లా సహకార సంఘాల అధికారి శ్రీనివాస్

బోధన్‌రూరల్, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా సహకార సంఘాల అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం బోధన్ మండలంలోని కల్దుర్కి సహకార సంఘాన్ని, సాలూర మండల కేంద్రంలోని సహకార సంఘ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సొసైటీలలో రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ఎప్పటికప్పుడు ధాన్యం వివరాలను ట్యాబ్ ద్వారా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ఇప్పటికే 60శాతం మంది రైతులకు ధాన్యం డబ్బులను చెల్లించామన్నారు. ప్రభుత్వం ద్వారా రైతులకు బోనస్ సైతం వేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సాలూర సొసైటీ చైర్మన్ అల్లె జనార్ధన్, సొసైటీ డైరెక్టర్లు, సొసైటీ సీఈవో బసంత్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అంకాపూర్‌ను సందర్శించిన ఒడిస్సా ప్రతినిధులు



అంకాపూర్ సందర్శనకు వచ్చిన ఒడిస్సా ప్రతినిధులు

ఆర్మూర్‌రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామాన్ని శుక్రవారం ఒడిస్సా రాష్ట్రానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు సందర్శించారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, మండల, తాలూక అధికారులు పంట సందర్శనకు వచ్చారు. గురడిరెడ్డి రైతు సంఘ భవనంలో గ్రామస్థులతో సమావేశమయ్యారు. వ్యవసాయం సాగులో ఇక్కడి రైతులు అవలంభిస్తున్న పద్ధతులు, సాధిస్తున్న దిగుబడులు, పంట యాజమాన్య పద్ధతులను అడిగితెలుసుకున్నారు. అంకాపూర్ అభివృద్ధి, వీడీసీ, తదితర విషయాలను ఒడిస్సా రాష్ట్ర ప్రతినిధులకు గ్రామస్థులు వివరించారు. అనంతరం పసుపు, కూరగాయల పంటలను వారు పరిశీలించారు. ప్రాసెసింగ్ యూనిట్‌లను పరిశీలించి వాటి పనితీరును అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ఏవో హరికృష్ణ, ఏపీవో ఉమ్మెడ సురేష్,పంచాయతీ కార్యదర్శి పుప్పాల హరిక, రైతు సంఘ ప్రతినిధి కెకె.బాజన్న, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

లీకేజీ పనులకు మరమ్మతులు



మెండోరలో లీకేజీ పనులకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

మెండోర, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గత నెల రోజులుగా లీకేజీ నీళ్లు రోడుపై పారడంతో ఆంధ్రజ్యోతిలో లీకేజీలు ఆగవు తాగునీటి సమస్య తీరదు అనే కథనం బుధవారం ఆంధ్రజ్యోతి కథనం రావడంతో స్పందించిన గ్రామపంచాయతీ సెక్రెటరీ రాజ్‌కుమార్, సిబ్బందితో లీకేజీ పనులకు మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా నెల రోజులుగా రోడ్డుపై లీకేజీ నీరు పారడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీంతో లీకేజీ నీరు రోడ్డుపై పారడంతో కాలనీవాసులు నీటి కొరతతో ఇబ్బందులకు గురయ్యారు. లీకేజీ మరమ్మత్తులు చేయడంతో ఇక నుంచే నీటి కొరత తీరనుందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

మోర్తాడ్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలికవసతులు కల్పించి కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రి దోపిడిని అరికట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకులు సత్తెమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పీవోడబ్ల్యు, పీవైఎల్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మోర్తాడ్‌లో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తెమ్మ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ఆసుపత్రుల పరిస్థితి మారడంలేదని, పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మౌళిక వసతులు లేనందున మహిళలు ప్రసవానికి వెళ్ళడంలేదని, వేళ్ళడానికి భయపడుతున్నారని అన్నారు. దీంతో ప్రైవేటు కార్పోరేట్ ఆసుపత్రులు ఇష్టరాజ్యంగా ఫీజుల పేరుతో దోచుకుంటున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌లు సమయానికి ఉండక ప్రైవేటు ఆసుపత్రును ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం ప్రైవేటు ఆసుపత్రులను దోపిడిలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యు జిల్లా నాయకురాలు జమున, మమత, పాల్గొన్నారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి

కమ్మర్‌పల్లి, నవంబరు 22: (ఆంధ్రజ్యోతి) : పదోతరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే శ్రద్ధగా చదివి రానున్న వార్షిక పరీక్షల్లో 10 జీపీఏ సాధించి ట్రిబుల్ ఐటీఐలో సీట్లు సాధించాలని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. శుక్రవారం మండంలోని ఉప్లూర్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పదవతరగతి విద్యార్థులకు పలుసబ్జెక్టులలో ప్రశ్నించి జవాబులు రాబట్టారు. విద్యార్థుల ఫేర్‌నోట్సు, ఎన్ఏఎస్ ప్రశ్నపత్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు 3,6,9 తరగతులు విద్యార్థులను ఎన్ఏఎస్ పరీక్షలకు సిద్ధంచేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఉపాధ్యాయులు టీచర్స్ డైరీ రాయాలన్నారు. టీఎల్ఎం ఉపయోగించి ఆకట్టుకునేలా విద్యాబోధన చేయాలని సూచించారు. అంత కుముందు ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ ప్రకారం బోధన జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు రుచి సూచి కరమైన నాణ్యమైన భోజనాలు అందించాలని నిర్వహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అక్కడి నుండి మండలకేంద్రంలోని కస్తూర్బా బాలిక పాఠశాలను సందర్శించి పరిశీలించాఆరు. విద్యార్థుల ద్వార పాఠశాలలో పరిస్థితులు, విద్యాబోధన తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. డిఈవో తోపాటు మండల విద్యాధికారి ఎన్ ఆంధ్రయ్య, హెచ్ఎంలు కే రాజన్న, గిరిధర్, ఉపాధ్యాయులు దేవన్న, నల్లూరి కిషన్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

బోధన్‌రూరల్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని రైతులు కార్తీక మాసం పురస్కరించుకుని శుక్రవారం బోనాల పండుగ నిర్వహించారు. పట్టణ శివారులోని పసుపు వాగు వద్ద నుండి బోనాలతో మహిళలు, రైతులు డప్పు చప్పుళ్లతో బెల్లాల్ చెరువు కట్టపై పాపా నాగమ్మ ఆలయానికి చేరుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఎడపల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి) : ఎడపల్లి సబ్ డివిజన్ పరిధిలోని పలు సబ్‌స్టేషన్‌లలో విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎడపల్లి ఏడీఈ ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం ఎడపల్లి సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ మేరకు తెలిపారు.

సమగ్ర కుటుంబ సర్వే 93 శాతం పూర్తి

● డాటా ఎంట్రీలో లోపాలు లేకుండా చూడాలి ● బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో

బోధన్‌రూరల్,నవంబరు22(ఆంధ్రజ్యోతి): బోధన్ డివిజన్‌లో సమగ్ర కుటుంబ సర్వే 93.12 శాతం పూర్తయిందని, మిగత సర్వేను త్వరలో పూర్తి చేస్తామని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వే కోసం ఇంటికి వచ్చే ఎన్యూమలేటర్లకు ప్రజలు సహకరిస్తున్నారన్నారు. ఇప్పటికే 93శాతంపైగా సర్వే చేయడం జరిగిందని, పూర్తి సర్వే అయ్యేంత వరకు ప్రజలు సహకరించాలన్నారు. బోధన్ పట్టణంలో 88.12శాతం సర్వే పూర్తి చేశామన్నారు. బోధన్ డివిజన్‌లో గురువారం నుంచే డాటా ఎంట్రీ ప్రారంభించామని, పట్టణంలోని డిగ్రీ కళాశాలలో, మండల కార్యాలయంలో డాటా ఎంట్రీ నిమిత్తం 40కంప్యూటర్లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. డివిజన్‌లోని మండల కేంద్రాలలో సైతం కంప్యూటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా డాటా ఎంట్రీని నమోదు చేయాలన్నారు. ఈ నెల 28లోపు డాటా ఎంట్రీతో సహ సర్వేను పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

ఆర్టీసీ బస్టాండ్‌లో గదిని ప్రారంభించిన డిప్యూటీ ఆర్ఎం

పెర్కిట్, నవంబరు22(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో శుక్రవారం చంటి పిల్లలకు పిలిచ్చే గదిని ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం సరస్వతి ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చెరుకు పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ చంటి పిల్లల తల్లులు దీనిని ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌టీఐ పారు, బస్టాండ్ ఆర్ఎం, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన విద్యుత్ సరఫరాకు సంస్కరణలు



విద్యుత్ అధికారుల పొలంబాట దృశ్యం

బోధన్‌రూరల్,నవంబరు22(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా కోసం ఎన్‌పీడీసీఎల్ సీఎండీ ఓ కొత్త కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాడని దాని పేరు విద్యుత్ అధికారుల పొలంబాట అని బోధన్ డీఈ ముక్తార్ అహ్మద్ అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణ శివారులోని బెల్లాల్ తర్ఫాలో విద్యుత్ అధికారుల పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు రైతుల సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని రైతులకు అవగాహన కల్పించారు. విద్యుత్ సమస్యలపై ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. పంట పొలాల్లో విద్యుత్ వినియోగించే ప్రతి రైతు విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన కలిగిఉండాలని పేర్కొన్నారు కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఏడీఈ నగేష్ కుమార్; ఏఈ నాయిని కృష్ణ, ఎఫ్ఎం గంగాధర్, ఎల్ఐ జనార్ధన్, లైన్‌మెన్‌లు, జేఎల్ఎంలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జన్నేపల్లి చెరువులో చేప పిల్లల విడుదల



చెరువులో చేప పిల్లలను విడుదల చేస్తున్న అధికారులు

నవీపేట,నవంబరు22(ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నేపల్లి పెద్ద చెరువులో శుక్రవారం చేప పిల్లల విడుదల కార్యక్రమం నిర్వహించారు. జన్నేపల్లి పెద్ద చెరువులో 74వేల చేప పిల్లలతో పాటు నవీపేటలో 30వేలు, కోస్లీలో మరో 30వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఆంజనేయ స్వామి, మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున్, ఏవో నవీన్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, పెద్దన్న, పిట్టల భూమయ్య, చామంతి రాజు, మధు, లక్ష్మణ్ రావు, నారాయణ, ఫీల్డ్ ఆఫీసర్లు ప్రవీణ్, జానకి, పంచాయతీ కార్యదర్శి కవిత తదితరులున్నారు.

మున్సిపల్ మేనేజర్ సీడీఎంఏకు సరెండర్

● మున్సిపల్ కమిషనర్ రాజు

ఆర్మూర్‌టౌన్, నవంబరు22(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ మేనేజర్ ఎండి.అయ్యూంను సీడీఎంఏకు సరెండర్ చేసినట్టు మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్‌కు మేనేజర్ మధ్య సెలవు విషయంపై వివాదం జరిగింది. ఈ వివాదం దూషణలకు వరకు వెళ్ళడంతో అక్కడ ఉన్న కౌన్సిలర్‌లు కల్పించుకొని ఇరువురిని నచ్చజెప్పి శాంతింపజేశారు. పైఅధికారి పట్ల అనుచిత ప్రవర్తించినందున మేనేజర్‌ను సీడీఎంఏకు సరెండర్ చేశామని పై అధికారులతో ప్రవర్తించిన తీరును క్రమశిక్షణ చర్యగా తీసుకొని సీడీఎంఏకు సరెండర్ చేశామని ఆయన తెలిపారు.

ఇంటింటీ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

ఎడపల్లి, నవంబరు 22(ఆంధ్రజ్యోతి): ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటీ కుటుంబ సర్వేకు గ్రామ ప్రజలు తమవంతు సహకారం అందించాలని గ్రామ ప్రత్యేక అధికారి గబ్బర్ సింగ్ అన్నారు. శుక్రవారం ఎడపల్లి మండలంలోని కుర్నాపల్లి గ్రామంలో ఇంటింటీ కుటుంబ సర్వే చేపడుతున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే కోసం ఇంటికి వచ్చే ఇన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతోకూడిన సమాచ్యారాన్ని అందించాలని సూచించారు. సర్వేలో అన్ని కాలమ్స్‌ను నింపాలని ఇన్యూమరేటరుకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి రామిరెడ్డి, ఇన్యూమరేటర్ తదితరులు ఉన్నారు.

రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

ఎడపల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని వరి ధాన్యం సన్న రకాలకు 500 బోనస్‌ను అందించిన సందర్భంగా శుక్రవారం ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నీరడి రవి కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో రైతులు గోవింద్ రెడ్డి, చిట్టిబాబు,లక్ష్మన్, విజయ చందర్, గంగారాం, సుదర్శన్, అనిల్, దండెంపాల్గొన్నారు.

డొంకేశ్వర్: ప్రజా ప్రభుత్వం చెప్పినటువంటి మాటలను నిలబెట్టుకుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డొంకేశ్వర్ మండల కేంద్రంలో రైతులకు సన్నరకానికి రూ.500బోనస్ అదనంగా రైతుల ఖాతలో జమ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్, వినయ్‌రెడ్డి చిత్రపటాలకు మండల కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ భరత్‌రెడ్డి, బాపురావు, అశోక్, నాగరాజు, శ్యామ్‌గౌడ్ ఉన్నారు.

కోటగిరి: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని ఏఎంసీ చైర్మన్ హన్మంతు పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పోచారం, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. సన్న రకం ధాన్యం పండించిన రైతులకు 500రూపాయల బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని పేర్కొన్నారు. జిల్లాలో 3వేల మందికి పైగా రైతులకు సుమారు 12.50కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొట్టం మనోహర్, షాహీద్ పాల్గొన్నారు.

రెంజల్: ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 500రూపాయల బోనస్ జమ చేసినందుకు రెంజల్ మండలంలోని సాటాపూర్ చౌరస్తాలో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్ మాట్లాడుతూ 500రూపాయల బోనస్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ప్రమాదాలకు నెలవు..

63వ జాతీయ రహదారి



కమ్మర్‌పల్లి పోలీసు స్టేషన్ వద్ద ప్రమాద మలుపు

● మూల మలుపుల వద్ద రహదారిని కమ్ముకున్న చెట్ల కొమ్మలు ● కనిపించని సూచిక బోర్డులు

కమ్మర్‌పల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జాతీయ రహదారి ప్రమాదాలకు నెలవుగా మారుతుంది. నిజామాబాద్ జగిత్యాల జిల్లాల సరహద్దు మండలమైన కమ్మర్‌పల్లికి అ టు మోర్తాడ్ మండలం ఇటుజగిత్యాల జిల్లా సరిహద్దు గండి హనుమాన్ వరకు కేవలం ఆరు కిలోమీటర్ల దూరం మాత్రమే జతీయ రహదారి ఉంటుంది. మెర్తాడ్ మండల సరిహద్దు శివారంలో ఒక మలుపు స్థానిక పోలీసుస్టేషన్ వద్ద ఈ జాతీయ రహదారికి 90 డిగ్రీల మరో మలుపు ఉంటుంది. అక్కడి నుంచి గండి హనుమాన్ సరిహద్దువరకు మరో రెండు మలుపులు ఉంటాయి. పోలీసు స్టేషన్ వద్ద ఉన్న మలుపు వద్దే తరుచు ప్రమాదాలు జరిగి ప్రాణాలు గాలిలో కలుస్తున్నా పట్టించుకునేవారు కరువయ్యారు. ఈ మలుపు రోడ్డు కిరువైపుల చెట్టు ఏపుగా పెరిగి చెట్ల కొమ్మలు అటు వైపుగా ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలకు దారితీస్తుంది. కాగా జాతీయ రహదారికి ఇరుపక్కల వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులు ఉన్నా వాటివద్ద కనీస సూచిక బోర్డులు లేక ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులతో పాటు ప్రమాదాలకు లోనవుతున్నారు. మండల కేంద్రం నుంచి భీమ్‌గల్ వైపు వెళ్లే రహదారిపై సైతం ప్రమాదకర మలుపులు ఉన్నా సూచికబోర్డులు లేక తరచు ప్రమాదాలు జరుగుతాయి. జాతీయ రహదారికి ఇరువైపులా ఎత్తుగా పెరిగిన చెట్లను పూర్తి స్థాయిలో తొలగిస్తే తప్ప ప్రమాదాలు అదుపు చేయడం కష్టం అని స్థానికులు వాహనదారులు అంటున్నారు. ఈ ప్రమాద మలుపులవద్ద ప్రమాదాలు చోట చేసుకుని పదులసంఖ్యలో మృత్యువాత పడగా ఇక చిన్నా చితక ప్రమాదాలలో గాయాలతో బైడ పడిన వారి సంఖ్య వందల్లో ఉంటుదని స్థానికులు చెబుతున్నారు. జాతీయ రహదారికి పక్కనుంచే ఉన్నా తిమ్మాపూర్, నాగాపూర్ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారుల వద్ద గ్రామాలను తెలిపే సూచిక బోర్డు లేక పోదడంతో అయా గ్రామాల నుంచి జాతీయ రహదారిపైకి వచ్చే వాహనాలు స్పీడ్‌గా మేయిన్ రోడ్డు పైకి రావడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కాలనీవాసులు రోడ్డు దాటుతూ ప్రమాదాలుకు గురవుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు ప్రమాద మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రహదారులకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించి ప్రమాదాలను నివారించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.


రహదారిపై మలుపు కనిపించకుండా కమ్ముకున్న చెట్ల కొమ్మలు


సూచిక బోర్డు లేని తిమ్మాపూర్ వెళ్లే రోడ్డు


ప్రమాదకరంగా మారిన నాగాపూర్ వెళ్లే రహదారి



జోరుగా గంజాయి దందా

● అడ్డాలుగా మారిన ఇందల్వాయిలోని శివారు ప్రాంతాలు
● మనోవేదనకు గురవుతున్న తల్లిదండ్రులు

ఇందల్వాయి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఇందల్వాయి మండలంలో గంజాయి దందా జోరుగా సాగుతోంది. కొందరు యువకులు గంజాయికి బానిసలుగా మారి జీవితాలను చిత్తు చేసుకుంటున్నారు. గతంలో పట్టణాలకు మాత్రమే పరిమితమైన గంజాయి నేడు చాపకింద నీరులా పల్లెలకు వ్యాపించింది. ఇందల్వాయి మండలంలో యువకులు గంజాయి మత్తులో భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. గ్రామాల్లో కొందరు యువకులు గ్రామ శివారు ప్రాంతాలను అడ్డాలుగా ఏర్పాటు చేసుకుని గంజాయి తాగుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఆ మత్తులో రోడ్లపైకి వచ్చి గొడవలకు దిగుతున్నారు. బైక్‌లపై ర్యాష్‌గా డ్రైవింగ్ చేస్తూ ప్రమదాలకు కారకులవుతున్నారు.

గంజాయి మత్తులో..

కొంత మంది యువకులు గంజాయి మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మరికొందరు యువకులు సిగరేట్‌లో తంబాకును తీసేసి గంజాయిని నింపి తాగుతున్నారు. పేపర్లు వాడుతూ గంజాయిని తాగుతున్నారు. ఇలా గంజాయికి అలవాటు పడినవారు రోజులో ఒక్కసారైన గంజాయి పీల్చకుంటే పిచ్చివాడిలా ప్రవర్తిస్తున్నారు. ఒకదశలో యువకులు బైక్‌లు, సెల్‌ఫోన్లు, బంగారం కుదువపెట్టి గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. అంతేకాకుండా గ్రూప్‌గా ఏర్పడి గంజాయి తాగుతున్నారు. గంజాయికి అలవాటు పడ్డ యువకలు తల్లిదండ్రులపై భౌతిక దాడులకు సైతం దిగుతున్నారు. తమ బిడ్డలను తమ దారికితెచ్చుకోలేక ఎవరికి చెప్పుకోలేక తల్లిదండ్రులు తీవ్ర మానసిక క్షోభను అనుభవిస్తున్నారు.

శివారు ప్రాంతాలే అడ్డాలు

మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ శివారు ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని గంజాయిని సిగరేట్లలో వినియోగిస్తున్నారు. గంజాయి ఆకును సిగరెట్లలో నింపుకొని తాగుతున్నారు. యువకులు, విద్యా ర్థులు అర్ధరాత్రి ఊరి చివరలో తెల్లారేదాక ఇదే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది.

సరదాగా మొదలై అలవాటుగా మారి..

గంజాయిని సేవించటం మొదట సరదాగా అలవాటు చేసుకుని ఆ మత్తులో కూరుకుపోతూ యువకులు బయటకు రాలేకపోతున్నారు. గతంలో ఈ గంజాయి అమ్ముతున్నా, తాగుతున్న కొందరిని పోలీసులు పట్టుకుని కేసులు సైతం నమోదు చేశారు. పదుల సంఖ్యలో యువకులు మత్తుకు బానిసలుగా మారుతున్నారు. సమయానికి ఆ మత్తు పదార్థం లభించకపోవడంతో సైకోలుగా ప్రవర్తిస్తూ ఎంతటి పనికైనా సిద్ధపడుతున్నారు.

కేసులు నమోదు చేస్తాం..

మనోజ్‌కుమార్, ఎస్సై, ఇందల్వాయి

మండలంలో కొందరు యువకులు గంజాయి తాగుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. వారి ఆగడాలను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి తాగుతున్నట్లు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించండి. వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. గంజాయి అమ్మినా తాగినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. మత్తులో పడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దు.


డిచ్‌పల్లి రైల్వే స్టేషన్‌లో నిలిచిపోయిన గూడ్స్ రైలు



వంతెన లేక ప్రమాదకరంగా రైలు కింద నుంచి పట్టాలు దాటుతున్న ప్రయాణికులు

ఎంపీ సాబ్.. జర ఇదరో దేఖో !

● డిచ్‌పల్లి రైల్వే స్టేషన్‌లో ఫ్లై ఓవర్ వంతెన లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు ● రైలు నిలిస్తే తప్పని ఇబ్బందులు

డిచ్‌పల్లి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా ఇదివరకు కాంగ్రెస్ నుంచి మధుయాష్కీ గౌడ్, బీఆర్‌ఎస్ నుంచి కల్వకుంట్ల కవిత, ప్రస్తుత బీజేపీ ఎంపీ అర్వింద్ ధర్మపురిలకు స్థానికులు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఆర్‌యూబీ ఏర్పాటు చేయాలని వందల సంఖ్యలో వినతి పత్రాలు అందజేసిన వంతెన నిర్మాణంపై ఎలాంటి కదలేకరావడం లేదు. అంతేగాకుండా 6 మాసాల క్రితం డిచ్‌పల్లి రైల్వే స్టేషన్‌లో వర్చువల్ వేదికగా గోదాంల నిర్మాణానికి స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ పనులు ప్రారంభించారు. ఆ రోజు స్థానిక గ్రా మాల ప్రజలు ఘన్‌పూర్, ఇస్లాంపూర, ముల్లంగి, డిచ్‌పల్లి స్టేషన్, కంజర, కులస్‌పూర్ వాసులు రైల్వే అధికారులకు ఫ్లై ఓవర్ నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి పనులపై పురోగతి లేకపోవడంతో రైల్వే అధికారులు, ప్రజా ప్రతినిధులపై మండిపడుతున్నారు. వంతెన లేక ప్రయాణికులు ఘన్‌పూర్, నుంచి డిచ్‌పల్లి స్టేసన్ వెళ్లేందుకు ఆగి ఉన్న గూడ్స్ రైళ్ల కింద నుంచి ప్రాణాలు పణంగా పెట్టి రాకపోకాలు చేస్తున్నారు. రైల్వే అధికారులు చూసిన ఎలాంటి హెచ్చరికలు, జాగ్రత్తలు చెప్పడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ప్రయాణికుల నుంచి రైల్వే అధికారులకు ఆదాయం మాత్రమే చూస్తు గ్రామీణ ప్రజలకు ఇవ్వల్సిన సౌకర్యాలను మాత్రం పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పార్లమెంట్ సభ్యుడిగా రెండు సార్లు గెలిచిన అర్వింద్ రైల్వే స్టేసన్‌ను తక్షణమే సందర్శించి ఇక్కడి సమస్యలు పరిష్కరించేల చొరవ చూపాలని స్థానికులు, బీజేపీ నాయకులు కోరుతున్నారు. అంతేగాకుండా డిచ్‌పల్లి స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిపేల చర్యలు తీసుకోవాలని డిచ్‌పల్లిలో తెలంగాణ పోలీస్ బెటాలియన్, యూనివర్సిటీ, సీఎంసీ వైద్య కళాశాల, ఉన్న కారణంగా ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలుపుదలతో ఎంతో ఉపయోగకరంగా ప్రజలు ఉంటుందని, కోరుతున్నారు.


ఘన్‌పూర్ నుంచి రైలు పట్టాలు దాటుతున్న మహిళ

వరి గడ్డిని కాల్చేస్తున్న రైతులు

● భూసారం దెబ్బతింటుందన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు
● వాయు కాలుష్యం పెరుగుతుందని రైతులకు వినతి
● రైతులకు అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు

నిజామాబాద్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో వరి కోతలను పూర్తి చేసుకున్న రైతులు గడ్డి అవసరం లేకపోవడంతో కాల్చివేస్తున్నారు. మళ్లీ దుక్కులను సిద్ధం చేస్తూ వరి నాట్లు వేసేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల పరిధిలో పశుసంపద తగ్గిపోవడం ఆవులు, ఎడ్లు లేకపోవడం, పాలిచ్చే గేదెలు మాత్రమే ఉండటం వల్ల కొద్ది మొత్తంలోనే గడ్డిని వినియోగిస్తున్నారు. మిగతా గడ్డిని ప్రతీ సీజన్‌లో కాల్చివేస్తున్నారు. ఈ గడ్డిని కాల్చడం వల్ల కాలుష్యం పెరుగుతుంది. భూసారం కూడా దెబ్బతింటుంది. గడ్డిని కాల్చడం ద్వారా నత్రజని దెబ్బతింటుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు సిద్ధమవు తున్నారు. ఏఈవోల పరిధిలో ఆయా గ్రామాలను పర్యటిస్తూ గడ్డిని నీటితో తడిపి పొలంలోనే దున్నడం వల్ల నత్రజని పెరుగుతుందని వివరిస్తున్నారు. కాల్చడం ద్వారా దిగుబడి తగ్గుతుందని పర్యావరణం దెబ్బ తింటుందని అవగాహన కల్పిస్తున్నారు. రైతులు గడ్డిని ఇష్టం వచ్చిన రీతిలో కాల్చివేయొద్దని కోరుతున్నారు. పంజాబ్, హర్యానా రాష్ట్రంలో రైతులు వరి సాగు చేస్తున్నారు. వానా కాలం సీజన్‌లో వరి పంట పూర్తి కాగానే గడ్డిని కాల్చివేస్తున్నారు. గడ్డిని కాల్చడం వల్ల ఆ రెండు రాష్ట్రాలతో పాటు ఢిల్లీలో కాలుష్యం గత కొన్నేళ్లుగా బాగా పెరిగిపోయింది. ప్రభుత్వ కార్యకలాపాలతో పాటు కార్యాలయాలను కూడా మూసివేసే పరిస్థితి ఎదురైంది. కోర్టులు కూడా గడ్డిని కాల్చివేయవద్దని ప్రత్యమ్నాయం ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. అదే రీతిలో కొన్నేళ్లుగా రాష్ట్రంలో రైతులు గడ్డిని అంటిపెడుతున్నారు. జిల్లాలో మూడు నాలుగు సంవత్సరాలుగా గడ్డి వినియోగం తగ్గడం పశుసంపద భారీగా తగ్గిపోవడంతో వానా కాలంతో పాటు యాసంగి సీజన్‌లో రైతులు పంట కోసిన తర్వా త వరి గడ్డిని అంటి పెడుతున్నారు. పొలంలోనే కాల్చివేస్తున్నారు. దీనివల్ల పర్యావరణం దెబ్బ తింటుంది. కాలుష్యం కూడా భారీగా పెరిగి పోతుంది. ఈ రెండే కాకుండా ప్రతీ సీజన్‌లో కాల్చివేయడం ద్వారా భూసారం దెబ్బతింటుం దని వ్యవసాయ శాస్త్ర వేత్తలు రైతులకు సూచి స్తున్నారు. గడ్డి అంటి పెట్టడం వల్ల భూమిలోని నైట్రోజన్, పాస్పరస్, పొటాషియం వంటి పోష కాలు దెబ్బతింటాయని అంటున్నారు. ఇతర మైక్రో న్యూట్రియన్స్ కూడా దెబ్బతిని పంటల దిగు బడి తగ్గుతుందని అంటున్నారు. ఈ పోషకాలు పోవడం వల్ల కీటకాలు ఎక్కువగా పెరుగుతా యని వారు సూచిస్తున్నారు. వీటి వల్ల పంటలకు ఎక్కువగా తెగుళు వస్తాయని రైతులకు అవ గాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. మట్టిలో సూక్ష్మజీవులు దెబ్బతినడం వల్ల భూసారం కోల్పోతుందని పంటల దిగుబడి కూడా తగ్గుతుందని వారు రైతులకు సూచిస్తున్నారు. గడ్డిని కాల్చడం వల్ల మళ్లీ పంట వేస్తే ఎక్కువ మొత్తంలో నీటి వినియోగం కూడా జరుగుతుందని వారు వివరిస్తున్నారు. హెక్టారు భూమిలో వరి అవశేషాలను కాల్చి వేస్తే 4వేల రూపాయల విలువైన నత్రజని, భాస్వరం, పొటాషియం, సేంద్రియ కర్బనం దెబ్బతింటుందని వారు తెలిపారు. వీటితో పాటు వాయు కాలుష్యం కూడా బాగా పెరుగుతుందని వారు వివరిస్తున్నారు. వాయు కాలుష్యం వల్ల ఊపిరి తిత్తుల సమస్యలతో పాటు ఇతర సమస్యలు ఏర్పడుతాయని వారు రైతులకు వివరించే ప్రయత్నం చేస్తున్నారు. జిల్లాలోని రైతువేధికల ఆధ్వర్యంలో అవగాహన నిర్వహిస్తున్నారు. గడ్డిని పొలంలోనే దున్ని మొర గబెడితే సేంద్రియ ఎరువు తయారవుతుందని వివరిస్తున్నారు. ఆ ఎరువు మళ్లీ వేసే పంటకు ఉపయోగపడుతుందని వారు రైతులకు వివరించే ప్రయత్నాలను చేస్తున్నారు. జిల్లాలో ఈ యేడాది 4 లక్షల 29వేల ఎకరాల్లో వరి పంట వేశారు. దీనిలో లక్ష ఎకరాల వరకు మాత్రమే గడ్డిని రైతులు పశువులకు వినియోగించే అవకాశం ఉంది. మిగతా గడ్డిని రైతులు పొలాల్లోనే కాల్చి వేస్తుండటంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. జిల్లాలోని రైతులు తప్పనిసరిగా గడ్డిని వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడ్డిని తగల బెట్టవద్దని రైతులను కోరారు. తప్పనిసరిగా ఎక్కు వగా అవసరంలేని రైతులు భూములోనే దున్ని భూసారాన్ని పెంచుకోవాలని ఆయన కోరారు. జిల్లా వ్యాప్తంగా రైతులకు అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నామని ఆయన తెలిపారు.


వరి కుప్పలను కాల్చిన దృశ్యం


కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఏ తోట లక్ష్మీకాంతారావ్

స్థానిక సంస్థల ఎన్నిలకు సిద్ధంగా ఉండాలి

• జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్

పెద్దకొడప్‌గల్, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): రానున్న రోజులలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జుక్కల్ క్యాంపు కార్యాలయంలో జుక్కల్ మండలంకు చెందిన నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంతారావ్ మాట్లాడుతు రానున్నరోజులలో స్థానికసంస్థల ఎన్నికలు జరగనున్నందున నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దీంతో పాటుగానే మండలంలోని గ్రామాల వారీగా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జుక్కల్ నియోజకవర్గంలో కొంతమంది పార్టీ వ్యతిరేక శక్తులు తయారై పార్టీ ప్రతిష్టను దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తున్నారని, పార్టీని చీల్చేందుకు కుట్రచేస్తున్నారని, అటువంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అంతేగాక జుక్కల్ మండలం గతంలో అభివృద్ధికి నోచుకోలేదని, తాను జుక్కల్ మండలాన్ని అన్నిరంగాల్లో అభివృధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రమేష్ దేశాయ్, సాయాగౌడ్, అయిల్‌వార్ రమేష్, గంగూనాయక్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యేపై ఆరోపణలు అవివేకం'

మద్నూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి) : జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుపై ఆరోపణలు చేయడం అవివేకమని మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిలు పేర్కొన్నారు. పార్టీ నుంచి వెళ్లిపోయినవారు మాత్రమే అభివృద్ధిని చూడకుండా ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్నారంటూ ఆరోపించారు. శుక్రవారం మద్నూర్ మార్కెట్ యార్డు ఆవరణలో ఉమ్మడి మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల నియోజకవర్గానికి చెందిన కొంత మంది కాంగ్రెస్ పార్టీలో ఉండి వెళ్లిపోయిన కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ గాంధీ భవన్‌కు వెళ్లి ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేయడాన్ని ఖండిస్తున్నట్లు ప్రకటించారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి తప్పు చేసిన వారే పార్టీ నుంచి వెళ్లిపోయారని వారు ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ విఠల్ గురూజీ, మాజీ ఎంపీటీసీ దీన్ దయాల్, నాయకులు హన్మాండ్లు, స్వామి, రమేష్, జావీద్, రామ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు

తాడ్వాయి, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించవద్దని కామారెడ్డి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ విక్టర్ అన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ తూకం వేసిన ధాన్యాన్ని త్వరగా డాటా ఎంట్రీ పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు త్వరగా డబ్బులు వచ్చేలా చూడాలని అన్నారు. వరి కేంద్రాల్లోని రైతులు అధికారులకు సహకరించాలని తెలిపారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ మండలంలో వరి కొనుగోలు కేంద్రాలలో వెంబడి డాటా ఎంట్రీని పూర్తి చేసుకున్నామని కలెక్టర్‌కు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి, డీసీవో సొసైటీ సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిలో ఎల్లమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

ఎల్లారెడ్డి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని 7వ వార్డులో ఉన్న ఎల్లమ్మ తల్లి ఆలయంలో వార్షికోత్సవం సందర్భంగా గౌడ కులస్తులు ఉదయం అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించి నైవేద్యాలు, వస్త్రాలు సమర్పించారు. అనంతరం సాయంత్రం అమ్మవారికి మహిళలు బోనాలు తీసి అమ్మవారికి సమర్పించి అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మత్తమాల ప్రశాంత్‌గౌడ్, ప్రతాప్‌గౌడ్, ఈశ్వర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రమేష్, శ్యామ్, వేణు పాల్గొన్నారు.

డబుల్ లబ్ధిదారులకు బిల్లుల పంపిణీ

బీర్కూర్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో బాన్సువాడ రూరల్, బీర్కూర్ మండలాల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు శుక్రవారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి బిల్లులను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా బీర్కూర్ మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన 18 డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు రూ.8లక్షల 69వేల 570 బిల్లులు పంపిణీ చేశారు. బాన్సువాడ బీర్కూర్ మండలాల్లో 34 మంది లబ్ధిదారులకు 23 లక్షల 20 వేల 570 రూపాయలు పంపిణీచేసినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.


లబ్ధిదారులకు బిల్లులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పోచారం

పాఠశాలకు పాత సిబ్బందినే కొనసాగించాలి

• పాఠశాల ఆవరణలో బైఠాయించిన విద్యార్థులు • నేను పిల్లలను తిట్టలేదని కన్నీరుపెట్టుకున్న ఎస్.వో
• విద్యార్థులను సముదాయించిన ఎంఈవో • పాత సిబ్బందినే కొనసాగిస్తామనడంతో విరమించిన నిరసన


గేటు వద్ద బైఠాయించిన విద్యార్థులు


విద్యార్థులను సముదాయిస్తున్న ఎంఈవో

దోమకొండ, నవబంరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు 2గంటలకు పైగా నిరసన చేపట్టారు. తమకు బీబీపేట నుంచి వచ్చిన అటెండర్ నవనిత,హెడ్ కుక్ వెంకట లక్ష్మి, అసిస్టెంట్ కుక్ లక్ష్మి వద్దని, గతంలో ఇక్కడ పనిచేసిన అటెండర్ సరళ, హెడ్‌కుక్ భాగ్య, అసిస్టెంట్ కుక్ రాజమణిలను ఇక్కడే కొనసాగించాలని పట్టుబట్టారు. ఎంఈవో విజయ్ కుమార్ విద్యార్థులను సముదాయించే ప్రయత్నం చేసి విఫలమయ్యారు.

ఎమ్మెల్యే రావాలి.. తమకు న్యాయం చేయాలి..

కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి ఉన్నాతాధికారులు వచ్చి తమ పాఠశాలలో పాత వారిని ఇక్కడే కొనసాగిస్తామని హామీ ఇచ్చి బీబీపేట కస్తూర్బా గాంధీ పాఠశాల నుంచి ఇక్కడికి వచ్చినవారిని పంపించాలని డిమాండ్ చేశారు. ఎంత రాత్రాయినా తాము భోజనం చేయబోమని తెలిపారు. బీబీపేటలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో అటెండర్, హెడ్‌కుక్, అసిస్టెంట్ కుక్ తమకు వద్దని ధర్నా చేస్తే వారినే తమ పాఠశాలకు కేటాయించడం సరికాదన్నారు. ఎమ్మెల్యే వచ్చి తమకు న్యాయం చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

కన్నీరు పెట్టుకున్న ఎస్.వో

బీబీపేట కస్తూర్బా గాంధీ పాఠశాల నుంచి సీతారాంపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలకు బదిలీపై వచ్చిన స్పెషల్ ఆఫీసర్ మంగమ్మ గురువారమే విధుల్లో చేరి అసభ్యకరమైన భాషతో మాట్లాడుతోందని విద్యార్థులు ఎంఈవోకు ఫిర్యాదు చేశారు. అక్కడే ఉన్న స్పెషల్ ఆఫీసర్ తాను ఎక్కడకూడా తప్పుగా మాట్లాడలేనని సరస్వతి దేవి మీద ఒట్టేసి చేపుతున్నానని, విద్యార్థులను ఏమీ అనలేదని కన్నీరు పెట్టుకుంది. వెంటనే విద్యార్థులు స్పెషల్ ఆఫీసర్‌కు క్షమాపణ చెప్పారు.

కొత్త వాళ్లొద్దు.. లెటర్ రాసివ్వండి

తరగతి వైజ్‌గా పాత వారే తమ పాఠశాలకు కావాలని లెటర్‌రాసి తమకు ఇస్తే తాను డీఈవో రాజుకు పంపిస్తానని ఎంఈవో హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కలెక్టర్ ఆదేశాలనుసారం డీఈవో తనతో మాట్లాడటం జరిగిందని విద్యార్థులు లెటర్ రాసి ఇవ్వాలని సూచించారు. పాత వారి పేర్లతో సహా రాసి ఇస్తే పాత వారిని ఇక్కడే కొనసాగించి బీబీపేట వారిని అక్కడికి పంపిస్తామనడంతో విద్యార్థులు శాంతించారు. మధ్యాహ్నం 2 తర్వాత భోజనానికి వెళ్లారు.

ఉన్నాతాధికారుల ఆదేశాల మేరకు రిలీవ్ లెటర్ ఇచ్చాను

• మంగమ్మ, స్పెషల్ ఆఫీసర్

ఉన్నాతాధికారుల ఆదేశానుసారం సీతారాంపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలలో పనిచేసిన అటెండర్ సరళ, హెడ్ కుక్ భాగ్య, అసిస్టెంట్ కుక్ రాజమణిలకు రిలీవ్ లెటర్ ఇచ్చాను. బీబీపేట నుంచి వచ్చిన ముగ్గురిని జాయినింగ్ లెటర్ ఇవ్వాలని చెప్పాం. అధికారుల ఆదేశాలను పాటిస్తున్నాం.

విచారణ చేపట్టిన అధికారులు

మండలంలోని సీతారాంపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం విద్యార్థులు 2గంటలకు పైగా నిరసన చేపట్టడంతో ఆర్డీవో రంగనాథ్‌రావు, డీఈవో రాజు, అధికారులు పాఠశాలకు చేరుకుని విచారణ చేపట్టారు. పూర్తినివేదికను ఉన్నాతాధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, నాయాబ్ తహసీల్దార్ రేఖ, ఎంఈవో విజయ్‌కుమార్ ఉన్నారు.


విచారణ చేపడుతున్న ఆర్డీవో, డీఈవో

సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు

కామారెడ్డిటౌన్, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మండలం ఇల్చిపూర్‌లోగల సరస్వతి దేవాలయంలో శుక్రవారం కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే ఆవరణలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లుచేశారు.

సింహగర్జన కరపత్రాల ఆవిష్కరణ

బాన్సువాడటౌన్, నవంబరు 22: డిసెంబరు 1 న హైదరాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించబోయే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాలమహానాడు నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం సింహగర్జనకు సంభందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా, రాజ్యాంగ విరుద్ధంగా సుప్రీంఇచ్చిన తీర్పుపై పోరాటం చేయడానికి సిద్ధమైనట్లు తెలిపారు. ఎమ్మెల్యే వివేక్ వెంకట్‌స్వామి, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య ఇచ్చినపిలుపు మేరకు సింహగర్జనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మల్లూరు సాయిలు, నర్సింలు, సంగయ్య, బాల సాయిలు, గైని సంపత్, బేగరి దత్తు తదితరులున్నారు.

'మహాసభలు విజయవంతం చేయండి'

పెద్దకొడప్‌గల్, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 1నుంచి 2వరకు కామారెడ్డి జిల్లాకేంద్రంలో నిర్వహించనున్న 3వ రాష్ట్ర విద్యా మహాసభలను విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ లక్యా తెలిపారు.


తాడ్వాయిలో హైస్కూల్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

తాడ్వాయి, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ వి.విక్టర్ అన్నారు. శుక్రవారం తాడ్వాయి జిల్లా పరిషత్ హైస్కూల్‌ను ఆయన సందర్శించారు. మధ్యాహ్నం భోజనం పథకం కింద విద్యార్థులకు అందించే భోజనం శుభ్రంగా, నాణ్యతగా రుచికరమైన బోజనం పెట్టాలని అన్నారు. బియ్యం, పప్పులు, కూరగాయాలు, ఒకటికి రెండుసార్లు కడగాలని తెలిపారు. వంట వండే సమయంలో ఏమైనా అందులో పడకుండా ఎప్పటికప్పుడు మూతలు పెట్టాలని, వంట తయారు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని వంటలు తయారు చేసే కుక్‌లకు తెలిపారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకుని తయారు చేసి వంటకాలలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు భోజనం అందించే సమయానికి ముందు వార్డెన్ ఆ వంటకాన్ని రుచి చూడాలని తెలిపారు. ఆయన వెంట హెడ్ మాస్టర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఆగ్రో రైతు సేవాకేంద్రం డీలర్‌లతో సమావేశం

బాన్సువాడటౌన్ , నవంబరు 22 : తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మెన్ కాసుల బాల్‌రాజ్ అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్ కార్యాలయంలో ఆగ్రో రైతు సేవాకేంద్రం డీలర్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీలర్లతో పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎండి రాములు , జనరల్ మేనేజర్ యూనుస్ తదితరులున్నారు.

కేంద్ర పథకాలపై సమీక్ష జరిగేనా..?

(5వ పేజీ తరువాయి)

ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికైన క్రమం తప్పకుండా దిశ కమిటీ సమావేశాలు నిర్వహించి లోతుగా సమీక్షించి లోటుపాట్లు సరిదిద్దితే జిల్లా అభివృద్ధిలో ముందడుగా వేసే అవకాశం ఉంటుంది.

గతంలో నామమాత్రంగా...

దిశ కమిటికి స్థానిక పార్లమెంట్ సభ్యుడు చైర్మన్‌గా,కలెక్టర్ కార్యదర్శిగా ఉంటారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్‌లు, డీఆర్‌డీఓ,ఎంపీపీలతో పాటు పలువురు నామినేటెడ్ సభ్యులు ఉండనున్నారు. గతంలో ఉన్న దిశ కమిటి రద్దుకాగా నూతన కమిటి ఏర్పాటు ఇంతవరకు జరగలేదు. గత ఐదేండ్లలో మాజీ ఎంపీ బీబీపాటిల్ ఆధ్వర్యంలో అడపదడపగా దిశ సమావేశాలను ఏర్పాటుచేశారు.ఈ సమావేశాలకు ఎమ్మెల్యేలు సైతం పూర్తి స్థాయిలో హజరుకాకపోవడంతో నామమాత్రంగానే కొనసాగాయి. కేవలం ఒకరిద్దరు ఎమ్మెల్యేలు, ఎంపీపీలతో, అధికారులతో మాత్రమే కొన్నిశాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించి మమ అనిపిస్తు వచ్చారు.

నేటి సమావేశానికి ఎమ్మెల్యేలు హాజరయ్యేనా?

జిల్లాలో కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పనులపై సమీక్షించేందుకు మూడునెలలు లేదా ఆరునెలలకు ఒకసారి దిశ సమావేశాన్ని అధికారులు నిర్వహిస్తుంటారు. అయితే గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగడం జిల్లాలోని నాలుగు నియోకవర్గాల్లో కొత్తగా ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. ఒక బాన్సువాడ నియోజకవర్గంలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందగా మిగిలిన జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా తోట లక్ష్మీకాంతారావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా మదన్‌మోహన్‌రావు, కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యేగా కాటిపల్లి వెంకటరమణారెడ్డి గెలుపొందారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీకి చెందిన ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కామారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నందున దిశ సమావేశానికి హజరై కేంద్ర పథకాల అమలు తీరుపై సమీక్షించే అవకాశం ఉంది. అయితే ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ ఎంపీగా సురేష్ షెట్కార్ ఎన్నికయ్యారు. అయితే నేడు జరగనున్న దిశ సమావేశం ఎంపీ సురేష్ షెట్కార్ అధ్యక్షతన నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున జిల్లాలోని బాన్సువాడ, ఎల్లారెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యేలు ఆ పార్టీకి చెందిన వారే.దీంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాలేకపోతున్నాయనే వాదన ప్రజలనుంచే కాకుండా స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వినిపిస్తుంది.శనివారంకలెక్టరేట్‌లోనిర్వహించే దిశసమావేశానికి ప్రజాప్రతినిధులందరు హజరయి లోతుగా సమీక్షిస్తారో లేదో చూడాలి.

వైద్యుల్లేరు.. సేవల్లేవ్!

(5వ పేజీ తరువాయి)

బాన్సువాడ లేదా నిజామాబాద్‌కు రీఫర్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఇదే విషయమై గత కొన్ని రోజుల క్రితం స్థానికులు ఆందోళన చేశారు. రాత్రివేళలో వైద్యుడిని నియమించాలని డిమాండ్ చేశారు. రోగులను దృష్టిలో పెట్టుకుని ఉన్నతాధికారులు బీర్కూర్ పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యులను నియమించాలని స్థానికులు, రోగులు కోరుతున్నారు.

భూమిని కేటాయించాలని కలెక్టర్‌కు వినతి

నిజాంసాగర్, నవంబరు22 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్, పిట్లం, మహ్మద్‌నగర్ మండలాల పరిధిలోని మార్కెట్ కమిటీ పిట్లం పరిధిలో ఉన్న మహ్మద్‌నగర్ పరిధిలో ఉన్న మహ్మద్‌నగర్ మండల కేంద్రంలో రూ.5 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి వ్యవసాయ మార్కెటింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు 15 ఎకరాలు భూమిని కేటాయించాలంటూ శుక్రవారం కలెక్టర్ అశిష్ సాంగ్వాన్‌కు వినతిపత్రం అందజేశారు. మహ్మద్‌నగర్ మండల కేంద్రంలో గోదాం లేక అనేక ఇబ్బందుల పాలవుతున్నామని నాబార్డు నిధులతో గోదాం నిర్మించేందుకు భూమిని కేటాయించాలని విజ్ఞప్తిచేశారు. కలెక్టర్ సానుకూలంగా వ్యక్తంచేశారు. ప్రభుత్వ భూమి మహ్మద్‌నగర్ మండలకేంద్రంలో ఉన్నట్లయితే కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీనిచ్చారు. కలెక్టరను కలిసిన వారిలో నిజాంసాగర్, పిట్లం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకటి మనోజ్‌కుమార్, నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, రవీందర్‌రెడ్డిలు ఉన్నారు.

డాటా ఎంట్రీని పరిశీలించిన సబ్‌కలెక్టర్

నసురుల్లాబాద్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఈనెల 9వ తేది నుంచి మండలంలో ఆయా గ్రామాల్లో జరిగిన సర్వే వివరాలను ఆన్‌లైన్ చేసే ప్రక్రియను శుక్రవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాటా ఎంట్రీని త్వరితగతిన చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. ఈ ప్రక్రియను తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో, గిరిజన గురుకుల పాఠశాలలో జరుగుతుందని ఈ పనులను అనుకున్న సమయం కన్నా ముందుగానే పూర్తి చేయాలని స్థానిక అధికారులకు ఆమె ఆదేశించారు. ఆమె వెంట నయాబ్ తహసీల్దార్ బాబయ్య, ఎంపీడీవో సూర్యకాంత్ తదితరులు ఉన్నారు.

వివరాలను తప్పుల్లేకుండా ఆన్‌లైన్ చేయాలి

నాగిరెడ్డిపేట, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను కంప్యూటర్ ఆపరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మండల ప్రత్యేక అధికారిణి రత్నం సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లు చేపడుతున్న ఆన్‌లైన్ ప్రక్రియను స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారితో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో చేపట్టి సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా సేకరించిన డేటాను ఉన్నది ఉన్నట్లుగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను ఆన్‌లైన్ నమోదు ప్రక్రియలో ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి, సూపర్‌వైజర్లు ఉన్నారు.

బడిపిల్లల కథల సింగిడి పుస్తకావిష్కరణ

• పాల్గొన్న డీఈవో రాజు


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు

రామారెడ్డి, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం రామారెడ్డి మండలం గిద్ద గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కథల పుస్తకావిష్కరణ మహోత్సవాన్ని కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి రాజు చేతుల మీదుగా ఆవిష్కరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూయ కథల పుస్తకం విశిష్ఠతలను గ్రామాల్లో కథల పుస్తకాలను సృష్టించడంపై హర్షం వ్యక్తంచేశారు. నలుపు, తెలుపు కథ గురించి చెప్పడం, తెలుగు సాహిత్య అకాడమీ పరిషత్తు నలుపు తెలుపు అనే కథకు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి రావడం గిద్ద పాఠశాలకు చాలా సంతోషమని విద్యాశాఖ అధికారి రాజు తెలిపారు. విద్యార్థుల యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పడం అభినందనీయమన్నారు. అనంతరం వివిధ పతకాలు పొందిన విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆనందరావు, సదాశివనగర్ మండల విద్యాధికారి యూసఫ్, తెలుగు సాహిత్యకవులు వీఆర్ శర్మ, సుంకటి నరేష్, రామారెడ్డి మాజీ జడ్పీటీసీ మోహన్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నయ్య, గ్రామ తాజా మాజీ సర్పంచ్ రాంరెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ ప్రవీణ్‌గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'రవీందర్‌రెడ్డి వర్గం చిల్లర రాజకీయాలు మానుకోవాలి'

నసురుల్లాబాద్, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): ఏనుగు రవీందర్‌రెడ్డి వర్గం నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి బీర్కూర్, నసురుల్లాబాద్ ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండలంలోని అంకోల్ క్యాంప్‌లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం బీర్కూర్‌లో కొంత మంది నాయకులు స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డిపై అవాకులు, చేవాకులు పేలుస్తూ మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. వారు నమ్ముకున్న ఏనుగు రవీందర్‌రెడ్డి కూడా పార్టీ మారి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారన్నారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి గురించి మాట్లాడి కాంగ్రెస్ పార్టీలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెర్క శ్రీనివాస్, విఠల్, రఘు, సందీప్, శ్యామల, యమ రాములు, మాజీద్, ఆరీఫ్, సక్రు, రాము, మోహన్, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సర్వే వివరాల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ

దోమకొండ(బీబీపేట) నవంబరు 22(ఆంధ్రజ్యోతి): బీబీపేట మండలానికి సంబంధించి 550 ధరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు ఎంపీడీవో పూర్ణచంద్రోదయ కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 10 వేల ధరఖాస్తులకుగాను 550 ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందని, 27 మంది ఆపరేటర్లతో డాట ఎంట్రీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ మంగమ్మ, పంచాయతీ కార్యదర్శులు రమేష్, అఖిల పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి	
శాంతి	దేవకి నందన వాసుదేవ
దర్శన్	జిబ్రా
ప్రియా 35	అమరన్
ప్రియా 70	మెకానిక్ రాకీ

బాన్సువాడ	
మహేశ్వరి	కంగువా
వెంకటేశ్వర	అమరన్

చికెన్ ధరలు



రకం	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	160	200	220
వెన్‌కాబ్(కిలో)	130	160	190

